తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
24- జనవరి
2026
సంపుటి 100
సంచిక 3
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna




కుల్ల పావని - యాకాంతం వెంకట్రావు పల్లె
గ్రామ సర్పంచ్ వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
26- జనవరి 2026
సంపుటి 100
సంచిక 3
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna

# విరిసిన 131 పద్మాలు

అవార్డు గ్రహీతల్లో 19 మంది మహిళలు



**ఐదుగురికి పద్మ విభూషణ్**
**13 మందికి పద్మ భూషణ్**
**113 మందికి పద్మశ్రీలు**
**మరణానంతరం పొందిన వారు 16 మంది**

**న్యూఢిల్లీ, జనవరి 25,తరంగాలు :** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం కేంద్ర ప్రభుత్వం మొత్తం 131 మందికి పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహూకరించనుంది. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగు వారు ఉన్నారు. అవార్డు గ్రహీతల్లో 19 మంది మహిళలు, మరణాంతరం పొం దిన వారు 16 మంది, విదేశీయులు, ఎన్ఆర్ఐ, పీఐఓ, ఓసీఐ

వివరాలు3లో..

# మహిళలదే ఈ శకం

త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావమే మన దేశ పునాదులు
- దేశ సాహిత్య జాతీయ ప్రార్థనగా వందేమాతరం
- దేశ విధిరాతను మార్చిన మహత్తర ఘట్టమే స్వాతంత్ర్య పోరాటం
- గణతంత్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ, జనవరి 25 తరంగాలు :** మహిళలదే ఈ శకమని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ధీమా వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము ఆదివారం రాత్రి చేసిన ప్రసంగం.. వికసిత్ భారత్ ఆశయాలకు ప్రతిబింబంగా నిలిచింది. ఒకవైపు దేశ మహిళలు క్రీడలు, అంతరిక్షం, రక్షణ రంగాల్లో సృష్టిస్తున్న రికార్డులను కొనియాడారు. దేశభక్తి, రాజ్యాంగ విలువలు, మహిళా శక్తి, నేతాజీ స్ఫూర్తి, వందేమాతరం ప్రాముఖ్యతను ఉద్ఘాటించారు. విదేశీ పాలన సంకెళ్ల నుంచి భారతావనిని విముక్తి చేసేందుకు ప్రాణత్యాగం చేసిన వీరులకు ఆమె ఘన నివాళులర్పించారు. భారత 77వ

వివరాలు3లో..

# పాలన పక్కదారి!



**స్కాములు, -విచారణల చుట్టే రాజకీయాలు**

**సంక్షేమం, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వంపై ప్రజల ఆందోళన**

హైదరాబాద్, జనవరి 25 తరంగాలు : ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడ చూసినా కుంభకోణాలు, విచారణల అంశంపైనే ప్రధానంగా చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక విచారణలను చేపట్టింది. గత పదేళ్ల బీఆర్?ఎస్ హయాంలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపిస్తూ మాజీ సీఎం కేసీఆర్, హరీశ్?రావు, కేటీఆర్‌లను

వివరాలు3లో..

# ఐదుగురు సజీవ దహనం

- నాంపల్లి ఫర్నిచర్ మాల్‌లో అగ్ని ప్రమాదం
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు
- 20 గంటల పాటు నరకయాతన
- షార్ట్ సర్క్యూట్‌తో రగిలి..
- కెమికల్స్?లో దావానంలా వ్యాప్తి
- దట్టమైన పొగ, వేడి సెగలతో ఊపిరాడక ప్రాణాలు వదిలిన బాధితులు
- మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన మంత్రి పొంగులేటి
- పూర్తిగా దెబ్బతిన్న భవనం..కూల్చివేతకు రంగం సిద్ధం



2 లో



## సైట్ విజిట్ నిబంధన తెచ్చిందే
# కాంగ్రెస్ ప్రభుత్వం

**సర్టిఫికెట్ల జారీపై శ్వేతపత్రం విడుదల చేయాలి**
**స్కాముకు సంబంధించిన మీటింగ్ ఏ హోటల్‌లో పెట్టారో కూడా చెప్తా**
**బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్, జనవరి 25 తరంగాలు: 'సైట్ విజిట్ సర్టిఫికెట్' కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ల కోసమా, కోల్ ఎవాక్యుయేషన్ సిస్టమ్‌ల కోసమా, స్క్రీనింగ్ లేదా వాషింగ్ ప్లాంట్ల కోసమా లేదా నిజంగానే ఓబీ (ఓవర్ బర్డన్) రిమూవల్ పనుల కోసమా అనేది తెలుసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మాజీ మంత్రి హితవు పలికారు. సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైన్ ఇన్?స్టిట్యూట్ లిమిటెడ్ (సీఎంపీడీఐ) సిఫార్సు ఇచ్చిందని భట్టి బయటపెట్టిన డాక్యుమెంట్‌లో

వివరాలు3లో..

## 'బిజెపిపై విమర్శలు
# తిప్పికొట్టండి'

: టిడిపి ఎంపీలకు చంద్రబాబు దిశా నిర్దేశం
రాష్ట్రాభివృద్ధికి నిధులు రాబట్టాలని సూచన



**అమరావతి జనవరి 25 తరంగాలు:** బిజెపిపై ప్రతిపక్షాలు చేసే విమర్శలను దీటుగా తిప్పి కొట్టాలని టిడిపి ఎంపీలకు ఆ పార్టీ అధినేత, రాష్ట్ర చంద్రబాబునాయుడు దిశా నిర్ధేశం చేశారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు సమావేశాలు జరగనున్న నేపథ్యంలో తన నివాసంలో టిడిపి ఎంపీలతో ఆయన సమావేశమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో గానీ, క్షేత్రస్థాయిలో కానీ కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించేలా వ్యవహరించవద్దని అన్నారు. ప్రతిపక్షాలు బిజెపి పైనా, కూటమి పైనా విమర్శలు చేస్తే వెంటనే స్పందించాలని, దీటుగా తిప్పి కొట్టాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఎంపిల భాగస్వామ్యం కీలకంగా ఉండాలని, రాష్ట్రానికి ఏం సాధించవచ్చేనే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని అన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్?, పూర్వోదయం పథకం, పోలవరం-నల్లమల సాగర్? ప్రాజెక్టులను ప్రాధాన్యత అంశాలుగా తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రరాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ సమావేశాల్లోనే బిల్లు పెట్టనున్నారని, దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులకు దగ్గరగా ఉండాలని సూచించారు.అమరావతి పనులు వేగవంతమయ్యాయని, రెండో దశ అమరావతి కూడా ప్రారంభం కానుందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు ఆర్?అండ్?ఆర్? పూర్తి చేయాలని, దీనికి సంబంధించి రూ. 12వేల కోట్లు ఇంకా కేంద్రం నుంచి

వివరాలు3లో..

## ప్రపంచంలోనే అత్యుత్తమంగా భూభారతి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**రూ.వేల కోట్ల కుంభకోణం ప్రతిపక్షాల ఆరోపణే.. మంత్రి పొంగులేటి**



ఖమ్మం జనవరి 25 తరంగాలు: "గత ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిన

వివరాలు3లో..

# అత్యుత్తమ నాణ్యతకు మారుపేరుగా నిలుద్దాం

'మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ పిలుపు

**దిల్లీ,జనవరి 25 తరంగాలు:** దేశంలో ఏ ఉత్పత్తిని తయారుచేసినా అది ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలని, ఆ మేరకు మనమంతా సంకల్పం తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోదీ పిలుపునిచ్చారు. దీనిపై దృష్టిపెట్టాల్సిందిగా పారిశ్రామిక వర్గాలను, అంకుర పరిశ్రమలను ఆయన కోరారు. ఆదివారం 130వ 'మన్?కీ బాత్?' కార్యక్రమంలో రేడియో ద్వారా ప్రజలనుద్దేశించి ప్రధాని ప్రసంగించారు. 2016లో ప్రారంభమైన స్టార్టప్? ఇండియా ప్రయాణంలో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న యువత కృషిని ఆయన ప్రశంసించారు. "భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోంది. యావత్? ప్రపంచం మనవైపు చూస్తోంది. ఇలాంటి సమయంలో ఉత్పత్తుల నాణ్యతపై దృష్టి పెట్టడమే అతిపెద్ద బాధ్యత. 'అలా జరిగిపోయిందిలే', 'జరుగుతుందిలే' అనే ఉదాసీనతే ఇకపై మనకు రాకూడదు. ఎలాంటి లోపాలు, దోషాలు లేని

వివరాలు3లో..



## సైట్ విజిట్ నిబంధన
# తెచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి

సైట్ విజిట్ సర్టిఫి కెట్ ఎటువంటి పనుల కోసం పెట్టారనేది స్పష్టంగా ఉందన్నారు. అబ్రకదబ్ర చేస్తున్నారని దుయ్యబట్టారు. 'సైట్ విజిట్ కన్ఫర్మేషన్ సర్టిఫికెట్' అనేది పరిమిత ప్రాంతాల్లో జరిగే డిజైన్, సరఫరా, ఇన్?స్టాలేషన్, కమిషనింగ్ పనులకు మాత్రమే వర్తించే సాంకేతిక నిబంధన అని స్పష్టంచేశారు. సైనిక్ స్కూల్ వాళ్లు ఒక టెండర్ పిలిచారని, ఇందులో సప్లై అండ్ ఇన్?స్టాలేషన్ ఆఫ్ క్లాత్ డ్రైయర్ కోసం సైట్ విజిట్ పెడితే దాన్ని తీసుకొచ్చి సింగరేణి ఓబీ కాంట్రాక్టుకు లింకు పెట్టి చూపడం హాస్యాస్పదమన్నారుభట్టి విక్రమార్క చూపించిన ఈ డాక్యుమెంట్?లో ఎక్కడ కూడా ఓబీ రిమూవల్ కాంట్రాక్టుకు సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇవ్వలేదని తెలి పారు. ఓబీ రిమూవల్ కాంట్రాక్టు పద్ధతికి వర్తించని నిబంధనలు చూపించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయ త్నం చేశారని, గతంలో ఎప్పుడూ కూడా ఓబీ వర్క్స్?కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేనేలేదని స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్ మీడియా సమా వేశంలో హరీశ్ మాట్లాడారుతెలంగాణ . తాను సీఎంతో మాట్లాడతా అని భట్టి అంటున్నారని, అయితే 'రేవంత్?రెడ్డి దొంగ, రేవంత్?రెడ్డి బావమరిది ఈ స్కాంలో మొదటి లబ్ధిదారుడు. సాక్షాత్తు సీఎం ఈ అవినీతికి సూత్రధారి, పాత్రధారి అని చెప్తుంటే... ఇంకా రేవంత్ రెడ్డితో మాట్లాడితే ఏం ప్రయోజనం' అని హరీశ్ ప్రశ్నించారునిజంగా సీఎంపీడీఐ సిఫార్సు ఓబీ పనులకే అయితే, 2018 నుంచి 2024 వరకు సింగరేణి పిలిచిన వందలాది ఓబీ టెండర్లలో ఈ షరతు ఒక్కసారి కూడా ఎందుకులేదని, 2018 నుంచి 2024 వరకు ప్రతి ఓబీ టెండర్?లో ఈ షరతు లేదని, మరి ఇప్పుడు, 2025-26లో మాత్రమే, అదీ కొన్ని ఎంపిక చేసిన టెండర్లకే.. ఈ షరతు ఎందుకు అకస్మాత్తుగా తీసుకొచ్చారని ప్రశ్నించారు. ఓబీ విషయంలో సైట్ విజిట్ కన్ఫర్మేషన్ సర్టిఫికేట్ విధానం తెచ్చింది మీరు అధికారంలోకి వచ్చిన తర్వాతే ఎన్ని ఇమెయిల్స్, లేఖలు వచ్చాయి? ఎన్ని సర్టిఫి కట్లు జారీ అయ్యాయి? మిగిలినవాటిని ఎందుకు కారణం చెప్పకుండా తిరస్కరించారు? దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారమాకు సైట్ విజిట్ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని ఎన్?సీసీ కంపెనీ, జీఆర్?ఎన్ కంపెనీ, మహాలక్ష్మి కంపెనీ వంటివి ఎన్నో కంపెనీలు మెయిల్ చేశాయని, ఈ మెయిల్స్ అన్ని బయటపెట్టాలని, మీరు బయటపెట్టకపోతే మేమే ఆ మెయిల్స్?ను బయటపెడతా మన్నారు. జీఎం ఆఫీసు ముందు సెల్ఫీలు పెట్టుకున్నారని, ఇది నిజమా కాదా? ఇంతకంటే ప్రూఫ్ ఏం కావాలని ప్రశ్నించారు. సాధారణంగా టెండర్ షరతులు మార్చిస్తే అన్ని కాంట్రాక్టర్లతో సమావేశం పెట్టాలని, వారి అభిప్రాయాలు తీసుకోవాలి, మినిట్స్ నమోదు చేయాలన్నారు.

## అత్యుత్తమ నాణ్యతకు మారుపేరుగా నిలుద్దాం

మొదటి పేజి తరువాయి

ఉత్పత్తులను పరిశ్రమలు తయారు చేయాలి. భారతీయ ఉత్పత్తి అంటేనే అత్యుత్తమ నాణ్యత అనేలా ఉండాలి. నాణ్యత.. నాణ్యత.. నాణ్యత.. ఇదే మన ఏకైక మంత్రం కావాలి. దాని ద్వారానే వికసిత్ భారత్ వైపు మన ప్రస్థానాన్ని వేగవంతం చేయగలం" అని చెప్పారు.అన్ని రంగాల్లోనూ మన అంకురాలు"స్టార్టప్ ఇండియా కార్యక్రమాన్ని పదేళ్ల క్రితం ప్రారంభించినప్పటికి దేశంలో 500 కన్నా తక్కువ అంకుర పరిశ్రమలే ఉండేవి. ఇప్పుడు 2 లక్షలకు పైగా ఉన్నాయి. అంకురాల్లో ప్రపంచంలో మూడో స్థానానికి ఎదిగాం. ఈ ప్రయాణానికి నిజమైన హీరోలు భారత యువ ఆవిష్కర్తలే. ఏ రంగాన్ని తలచుకున్నా అక్కడ ఒక భారతీయ స్టార్టప్? ఉంటుంది" అని మోదీ చెప్పారు. 2026ని 'కుటుంబ సంవత్సరం'గా ప్రకటించిన యూఏఈని ఆయన అభినందించారు.

## ప్రపంచంలోనే అత్యుత్తమంగా భూభారతి

మొదటి పేజి తరువాయి

ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలిపి, ప్రపంచంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దిన భూభారతి చట్టాన్ని మా ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది" అని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లాలో శిక్షణ పూర్తిచేసుకున్న లైసెన్స్?డ్? సర్వేయర్లు 47 మందికి కలెక్టరేట్?లో ఆదివారం ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'ధరణి'లో తప్పులను సవరించి, ఆధార్? కార్డుల్లా భూములకు భూధార్? సంఖ్య కేటాయిస్తామన్నారు. నూతన చట్టంలో భాగంగానే భూముల సమగ్రసర్వేకు 5,500 మంది లైసెన్స్?డ్? సర్వేయర్లను నియమించామన్నారు. మిగతా జిల్లాల్లోనూ రెండు, మూడు రోజుల్లో ధ్రువపత్రాలు పంపిణీ చేస్తారన్నారు. గతంలో ధరణిని అడ్డంపెట్టుకుని పాల్పడిన అక్రమాలను వెలికితీసేందుకు కేరళకు చెందిన ఓ సంస్థకు ఫోరెన్సిక్? ఆడిట్? బాధ్యత అప్పగించామన్నారు. సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో అందిన నివేదికలను పరిశీలిస్తున్నామని, మిగతా జిల్లాల్లోనూ ఆడిట్? నిర్వహిస్తామన్నారు. భూభారతి వచ్చాక వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు చోటుచేసుకున్నట్లు ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని, అవన్నీ ధరణిలో లొసుగులతోనే చోటుచేసుకున్నాయని, రూ.వేల కోట్ల కుంభకోణం ఏమీలేదని, కేవలం రూ.3.9 కోట్లు దారి మళ్లాయని గుర్తించామన్నారు. జనగామ జిల్లాలో కొన్ని మీసేవా కేంద్రాల్లో జరిగిన అక్రమాలు వెలికితీసి దోషులను అరెస్టు చేసినట్లు టికెట్లుమున్సిపల్ఎన్నికల్లో ప్రజాభిప్రాయాన్ని సేకరించి అభ్యర్థులను ఎంపిక చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏదులాపురం పురపాలిక ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్? పార్టీ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరి 15లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.

# ఐదుగురు సజీవ దహనం

హైదరాబాద్ తరంగాలు : : నాంపల్లి ఘటన అధికారుల పనితీరుపై మరోసారి తీవ్ర విమర్శలకు తావిచ్చింది. పాలకుల పట్టింపులేమి, అధికారుల నిర్లక్ష్యం, వ్యాపారుల ధన దాహం వెరసి.. ఐదు నిండు ప్రాణాలను బలిగొన్నాయి. ఫర్నిచర్ మాల్లో శనివారం జరిగిన భారీ అగ్నిప్రమాదం ఆదివారం నాటికి పెను విషాదాన్ని మిగిల్చిందినిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనం, నామమాత్రపు ఫైర్ సేఫ్టీ కూడా లేని వ్యాపార సముదా యం చివరకు మత్యుకూపంగా మారింది. సుమారు 20 గంటల పాటు అలుముకున్న దట్టమైన పొగ, భరించలేనంత వేడి సెగల మధ్య చిక్కుకుపోయిన ఐదుగురు అమాయకులు ఊపిరాడక ప్రాణాలు వదలడం నగర ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందిఅసలేం జరిగింది.. శనివారం ఉదయం నాంపల్లిలోని ఫర్నిచర్ మాల్?లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు భవనమంతా విస్తరించాయి. లోపల ఫర్నిచర్, ఫోమ్, రసాయనాలు ఉండటంతో మంటల తీవ్రత అంచనాలకు మించిపోయింది. దట్టమైన నల్లటి పొగ ఆ ప్రాంతాన్ని కమ్మేసింది. ప్రమాద సమయంలో భవనంలో చిక్కుకున్న వారు బయటకు రాలేక హాహాకారాలు చేశారు. అగ్నిమాపక సిబ్బం ది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు శతవిధాలా ప్రయత్నించారుఅయితే భవనంలోకి వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడం, ఇరుకైన మెట్లు, వెంటిలేషన్ లేకపోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. సుమారు 20 గంటల పాటు కొనసాగిన ఈ హైడ్రామాలో.. లోపల ఉన్నవారు ప్రాణాలతో బయటపడతారని కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూశారు. కానీ, ఆదివారం ఉదయం మంటలు అదుపులోకి వచ్చాక లోపలికి వెళ్లిన అధికారులకు విగతజీవులుగా మారిన మృతదేహాలు కనిపించాయి. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు.కాగా ఈ ఘోర ప్రమాదంలో మరణించిన వారిలో పసివాళ్లు ఉండటం అత్యంత విషాదకరం. పొట్టకూటి కోసం వచ్చిన వారు, ఆదుకోవడానికి వచ్చిన పిల్లలు మంటల్లో మాడిమసైపోయా రు. మృతుల వివరాలను అధికారు లు అధికారికంగా వెల్లడించారు. బీ.బీ. అమ్మ (60) కర్ణాటకకు చెందిన ఈమె, ఆ భవనంలో పనిచేసే వాచ్మన్ సమీర్ తల్లి. వద్ధా ప్యంలో కుమారుడి వద్దకు వస్తే.. మత్యువు ఆమెను కబళించిందిఅఖిల్ (7) ప్రణీత్ (11) నాంపల్లికి చెందిన యాదయ్య కుమారులు. ఒకే కుటుంబానికి చెందిన ఈ ఇద్దరు చిన్నారులు అగ్నిప్రమాదంలో ప్రా ణాలు కోల్పోవడం ఆ తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. మొహమ్మద్ ఇంతియాజ్ (31) నాంపల్లి నివాసి.సయ్యద్ హబీబ్ (30) రాజేంద్రనగర్, శాస్త్రిపురానికి చెందిన ఆటో డ్రైవర్. ఉస్మానియా మార్చురీ వద్ద మతుల బంధువుల రోదనలు మిన్నంటాబయి. నగరవ్యాప్తంగా స్పెషల్ డ్రైవనాంపల్లి బజార్ఘాట్లో సంభవించిన ఘోర అగ్నిప్రమాదానికి గోదాములే ఈ విపత్తుకు అసలు కారణమని, సాధారణ నివాస భవనాన్ని అక్రమ గోదాముగా మార్చడం వల్లే అది డెత్ ట్రాప్ లా మారిందని అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్ సంచలన విషయాలు వెల్లడించారు. సోమవారం ఆయన ఘటనా స్థలిని పరిశీలిం చా రు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రమాద తీవ్రతకు గల కారణాలను విశ్లేషించారునివాస ప్రాంతాల్లో ఇలాంటి మండే స్వభావం ఉన్న వస్తువులను నిల్వ చేయడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు.. భవ న యజమానిపై, అక్రమంగా సరుకులు నిల్వ చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమో దు చేయాలని పోలీసులకు సిఫార్సు చేశామన్నారు. నగరవ్యాప్తంగా నివాస ప్రాంతాల్లో ఉన్న అక్రమ గోదాములను గుర్తించేందుకు త్వరలోనే స్పెషల్?డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.ఫర్నిచర్ షాపు యజమాని అరెస్హైదరాబాద్?లోని నాంపల్లి ఫర్నీచర్ షాపులో అగ్ని ప్రమాదం సంభవించి ఐదు గురు మృతి చెందిన సంఘటనలో దుకాణం యజమాని సతీష్ బచాను ఆదివారం అబి డ్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా, ఫైర్ సేఫ్టీ రూల్స్ పాటించకుండా సెల్లార్?లో వ్యాపారం చేస్తుండడంతో పోలీసులు కేసు నమోదు చేశారురూ. 5 లక్షల సాయఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించింది. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఒక్కో కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ హరి చందనకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ప్రాథమిక విచారణలో షాపు యజమాని నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని, నిందితుడిని ఇప్పటికే అదుపులోకి తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవనం పూర్తిగా దెబ్బతింది. కూల్చివేతే శరణ్యం.అగ్నిప్రమాద తీవ్రతకు భవనం పూర్తి గా దెబ్బతింది. పిల్లర్లు, స్లాబ్లు అధిక ఉష్ణోగ్రతకు బీటలు వారాయి. జేఎన్టీయూ ఇంజనీరింగ్ నిపుణుల బందం ఆదివారం భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలిం చింది. కాంక్రీట్ పట్టు కోల్పోయిందని, భవనం ఏ క్షణమైనా కూలిపోయే ప్రమా దం ఉందని నిపుణులు తేల్చిచెప్పారు. దీంతో భవనాన్ని కూల్చివేయడం మిన హా మరో మార్గం లేదని అధికారులు నిర్ధారణకు వచ్చారు ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరలోనే కూల్చివేత ప్రక్రియను ప్రారంభించనున్నారు. హైడ్రా పేరుతో చెరువుల ఆక్రమ ణలపై దష్టి సారించిన ప్రభుత్వం.. జనసమ్మర్ధం ఉన్న ప్రాంతాల్లోని ఇలాంటి మత్యు భవనాలపై ఎప్పుడు చర్యలు తీసుకుంటుందో అని నగర పౌరులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి, కఠిన చర్యలు తీసుకోకపోతే.. రేపు మరొక ప్రాంతం మత్యువాత పడక తప్పదని హెచ్చరిస్తున్నారు.

# విరిసిన 131 పద్మాలు

మొదటి పేజి తరువాయి

విభాగాల్లో ఆరుగురు ఉన్నారుతెలంగాణలో ఏడుగురికి, ఆంధ్రప్రదేశ్?లో నలుగురికి పద్మశ్రీలు వరించాయి. తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 11 మందికి అవార్డులు వచ్చాయి. అన్నివిభాగాల నుంచి మహారాష్ట్రకు మొత్తం 15, తమిళనాడుకు 13, పశ్చిమ బెంగాల్?కు 11, ఉత్తరప్రదేశ్?కు 11, కేరళకు 8, కర్ణాటకకు 8, తెలంగాణకు 7, అంధ్రప్రదేశ్?కు 4, గుజరాత్?కు 5, అస్సోం కు 5, మధ్యప్రదేశ్?కు 4, ఢిల్లీకి 4, ఒడిశాకు 4, రాజస్థాన్?కు 3, పంజాబ్?కు 3, బీహార్?కు 3, అవార్డులు దక్కాయి.ఎన్నికల కోణంకేంద్రం విడదల చేసిన పద్మపురస్కారాల జాబితాలో బీజేపీ ఎన్నికల వ్యూహాన్ని ప్రదర్శించినట్లు సమాచారం. ఎందుకంటే అన్నివిభాగాల నుంచి మహారాష్ట్రకు మొత్తం 15 పద్మ అవార్డులు దక్కాయి. ఆ తర్వాత తమిళనాడుకు 13, పశ్చిమ బెంగాల్?కు 11, తెలంగాణకు 7 అవార్డులు వచ్చాయి. వీటి లో తమిళనాడు, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలు అతిసమీపంలో ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ఓటర్లను ఆకర్షించేందుకే ఆయా రాష్ట్రాలకు ఎక్కువ పద్మ పురస్కారాలు వచ్చేలా చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. తమిళనాడు, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి.

తెలంగాణ పర్యాటకం

తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తం 11 మందికి పద్మశ్రీలు

తెలంగాణ నుంచి చంద్రమౌళి గద్దమనుగు(సైన్స్ అండ్ ఇంజనీ రింగ్), దీపికారెడ్డి (ఆర్ట్స్), గూడూరు వెంకట్?రావు(మెడిసన్), కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్(సైన్స్ అండ్ ఇంజనీరింగ్), కుమారస్వామి తంగరాజ్((సైన్స్ అండ్ ఇంజనీరింగ్), పాల్కొండ విజయ్ ఆనంద్?రెడ్డి(మెడిసన్), రామారెడ్డి మామిడి(పాడి, యానిమల్ హస్బెండరీ)కి పద్మశ్రీలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి నటుడు, నటకిరీటి గద్దెబాబు రాజేంద్ర ప్రసాద్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్(ఆర్ట్స్), నటుడు, నిర్మాత మాగంటి మురళీమోహన్, వెంపటి కుటుంబ శాస్త్రి(రచయిత, ఎడ్యుకేషన్) పద్మశ్రీలు వరించాయి.

తెలంగాణకు చెందిన మామిడి రామారెడ్డి, హైదరాబాద్?లోని సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ పద్మశ్రీ గౌరవాన్ని అందుకున్నారు. జంతు పోషణ, గ్రామీణ జీవనోపాధి మెరుగుపరచడంలో రామారెడ్డి చేసిన విశేష కృషికి ఈ పురస్కారం దక్కింది. అదేవిధంగా, జన్యు పరిశోధన రంగంలో డాక్టర్ తంగరాజ్ అందించిన సేవలకు గాను కేంద్రం ఆయన్ని పద్మశ్రీతో సత్కరించింది.

పద్మ విభూషణ్ గ్రహీతలు వీరే

1. ధర్మేంద్రసింగ్ డియోల్(మరణాంతరం) (ఆర్ట్ విభాగం), మహారాష్ట్ర. ఈయన బాలీవుడ్?కు విశేష సేవలందించారు. 2. కేటీథామస్(పబ్లిక్ అఫైర్స్ విభాగం), కేరళ3. ఎంఎస్ ఎన్ రాజం (ఆర్ట్ విభాగం), ఉత్తరప్రదేశ్4. పీ నారాయణన్ (లిటరేచర్, ఎడ్యుకేషన్), కేరళ5. వీఎస్ అచ్యుతానందన్ (పబ్లిక్ అఫైర్స్) కేరళ

పద్మ భూషణ్ గ్రహీతలు

1. అల్కా యాగ్నిక్, (ఆర్ట్) మహారాష్ట్ర2. భగత్ సింగ్ కోష్యారి (ప్రజా వ్యవహారాలు) ఉత్తరాఖండ3. కల్లిపట్టి రామసామి పళనిస్వామి (మెడిసిన్), తమిళనాడు4. మమ్ముట్టి (కళ), కేరళ5. డాక్టర్ నోరి దత్తాత్రేయుడు (వైద్య శాస్త్రం) అమెరికా సంయుక్త రాష్ట్రాలు6. పియూష్ పాండే (మరణానంతరం), కళ, మహారాష్ట్ర7. ఎస్.కె.ఎం. మైలానందన్, సోషల్ వర్క్, తమిళనాడు8. శతావధాని ఆర్ గణేష్, కళ, కర్ణాటక9. శిబు సోరెన్ (మరణానంతరం), ప్రజా వ్యవహారాలు, జారా10.ఉదయ్ కోటక్, వాణిజ్యం మరియు పరిశ్రమ, మహారాష్ట్ర11, వీకే.మల్హోత్రా (మరణానంతరం), ప్రజా వ్యవహారాలు, ఢిల్లీ12. వెల్లపల్లి నటేశన్, ప్రజావ్యవహారాలు, కేరళ13. విజయ్ అమృతరాజ్, క్రీడలు, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరిసహకార రంగానికి రామరెడ్డి దనుమామిడి రామరెడ్డి తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ అభ్యుదయ రైతు, పాడి పరిశ్రమ నిపుణుడు. వ్యవసాయం, ముఖ్యంగా పశుసంవర్ధక రంగంలో ఆయన చేసిన విశేష కృషికి కేంద్ర ప్రభుత్వం ఆయన్ని పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. రామరెడ్డి ప్రధానంగా పశుపోషణ, పాల ఉత్పత్తి రంగాల్లో తనదైన ముద్ర వేశారు. నాణ్యమైన పాల దిగుబడిని సాధించడానికి శాస్త్రీయ పద్ధతులను అవలంభించారతెలంగాణ పర్యాటకస్థానిక దేశవాళీ పశువుల జాతులను పరిరక్షించడం, వాటి ద్వారా అధిక దిగుబడిని సాధించడంలో ఆయన కృషి చేశారు. చుట్టుపక్కల గ్రామాల రైతులకు పాడి పరిశ్రమలోని మెలకువలు, పశుగ్రాసం పెంపకం వంటి అంశాలపై అవగాహన కల్పించడంలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారుజన్యుశాస్త్ర మేధావి తంగరాసెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ)కి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కె.తంగరాజ్ జన్యుశాస్త్రం, పరిణామం, మానవ జనాభా అధ్యయనంలో, ముఖ్యంగా జనాభా జన్యుశాస్త్రం, పురాతన సీసీఎంబీలో శాస్త్రవేత్తగా ఉన్నారు. అలాగే డీఎన్?ఏ ఫింగర్ ప్రింట్ అండ్ డయాగ్నోస్టిక్స్(సీడీఎఫ్?డీ)డైరెక్టర్?గా కూడా ఉన్నారు.పరిణామ జన్యుశాస్త్రం, జనాభా జన్యుశాస్త్రం, మానవ వ్యాధుల జన్యు మూలాలకు సంబంధించి తంగరాజ్ విశేష పరిశోధనలు చేశారు. భారతదేశంలోని విభిన్న జనాభా సమూహాల జన్యుపరమైన మూలాలను గుర్తించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ తంగరాజ్ జన్యుశాస్త్ర రంగంలో భారతీయ శాస్త్రవేత్తల్లో ప్రముఖుడిగా గుర్తింపు పొందారు.

# 'బిజెపిపై విమర్శలు తిప్పికొట్టండి'

మొదటి పేజి తరువాయి

రావాలని చెప్పారు. 2027 జూన్?లో జరిగే గోదావరి పుష్కరాల లోపు పోలవరం నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుందని తెలిపారు.రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన జలవనరుల ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదన్నారు . నల్లమల సాగర్? వంటి అంశాలు ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే రాష్ట్రవాదనలు గట్టిగా వినిపించాలని సూచించారు.ఈ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం సరికాదనే అంశాన్ని వివరించాలని తెలిపారు.పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాలే ప్రణాళికలు రూపొందించామని వివరించారు. ఇచ్చాపురం నుంచి తడ వరకు నాలుగు లైన్ల రైల్వే ట్రాక్? వేసేలా చూడాలని చెప్పారు. రైల్వేశాఖలో ఎక్కువగా నిధులు ఉంటాయని, నియోజకవర్గాల్లో వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఎన్?డిఎ ప్రభుత్వం రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనే అంశాలను పార్లమెంటులో వివిధ సందర్భాల్లో ప్రస్తావించాలని సూచించారు. సభలో ఎంపిలందరూ మాట్లాడాలని, సమస్యలు ఉత్పన్నమైనా పట్టు వదలకుండా ప్రయత్నించాలని చెప్పారు. రాష్ట్ర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపిలందరూ వర్చువల్?గా పాల్గనాలని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్? మాట్లాడుతూ ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యాలయానికి తరచూ వస్తుండాలని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిపై అంతర్జాతీయ స్థాయిలో చర్చ జరుగుతోందని దావోస్? పర్యటన గురించి లోకేష్? ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఆ పార్టీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయులు,ఎంపిలు పాల్గన్నారు.

# పాలన పక్కదారి!

మొదటి పేజి తరువాయి

విచారించింది. తాజాగా సింగరేణి కుంభకోణం ఆరోపణలు ఒకవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు, విచారణ మరోవైపు తీవ్ర చర్చనీయాంశంగా మారాయిఈ క్రమంలో రాష్ట్ర రాజకీయాలు ప్రస్తుతం పాలన కంటే ఆరోపణలు, -విచారణల చుట్టే తిరుగుతున్నాయనే విమర్శలతో రాజకీయం రోజురోజుకూ వేడెక్కుతున్నది. అధికార పార్టీ, ప్రతిపక్షం మధ్య సాగుతున్న రాజకీయ యుద్ధంలో రోజుకొక కొత్త స్కామ్, కొత్త విచారణ అంశంగా మారుతోంది. ఫోన్ ట్యాపింగ్ కేసు, ప్రాజెక్టుల అవకతవకల ఆరోపణలు, గత ప్రభుత్వ నిర్ణయాలపై విచారణలు.. ప్రతీ అంశం రాజకీయ లాభనష్టాల కోణంలోనే చర్చకు వస్తోందిఅధికార వర్గాలు 'చట్టం ప్రకారం పనిచేస్తున్నామని' చెబుతుంటే, ప్రతిపక్షం మాత్రం 'ఇది కక్షపూరిత రాజకీయాలు, ప్రజల దష్టిని మళ్లించే యత్నం' అంటూ ఆరోపిస్తోంది. ఈ పరిస్థితి వల్ల రాజకీయ చర్చల అజెండా మొత్తం కేసులు-, -నోటీసులు, విచారణలకే పరిమితం అవుతోందన్న విమర్శలు పెరుగుతున్నాయి.సమావేశాలు కూడా ప్రజా సమస్యలపై చర్చకు వేదిక కావడం లేదన్న భావన రాజకీయ వర్గాల్లోనే వ్యక్తమవుతోంది. కానీ ఈ పరిస్థితుల్లో ప్రజల నిత్యజీవితాన్ని ప్రభావితం చేసే సంక్షేమం, అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం అంశాలు చర్చకు దూరమవుతున్నాయన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.పాలనలో ఫోకస్ కూడా అవసరమే..రాజకీయ వేడి పెరిగిన కొద్దీ, పాలనపై ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందన్న అభిప్రాయం ఉంది. రైతులకు అందాల్సిన మద్దతు ధరలు, ఇన్?పుట్ సబ్సిడీలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు, పట్టణ-గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టి పెట్టడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయిఅధికార యంత్రాంగం కూడా రాజకీయ ఒత్తిళ్ల మధ్య పనిచేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం సంక్షేమ పథకాలు కొనసాగుతున్నాయని చెబుతున్నప్పటికీ, నిధుల కొరత, చెల్లింపుల ఆలస్యం, అర్హుల గుర్తింపులో లోపాలు వంటివి సమస్యలుగా మారుతున్నాయన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అభివృద్ధి విషయంలో అయితే కొత్త ప్రాజెక్టులు, పెట్టుబడుల ఆకర్షణపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఆయా రంగాల్లో దీర్ఘకాలిక ప్రణాళిక కనిపించడం లేదన్న విమర్శలు రాజకీయ విశ్లేషకుల నుంచి వస్తున్నాయిరాష్ట్ర ఆర్థిక పరిస్థితి రాజకీయ వాదనలకు అతీతంగా పెద్ద సవాలుగా మారింది. అప్పులు పెరుగుతున్నాయన్న అంచనాలు, ఆదాయం, వ్యయం మధ్య పెరుగుతున్న లోటు, పన్నులు, చార్జీల పెంపు వంటివి సామాన్య ప్రజలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతున్న అంశాలుగా మారాయి. విద్యుత్ చార్జీలు, రవాణా ఖర్చులు, రోజువారీ అవసరాల ధరలు పెరగడంతో ప్రజల జీవన వ్యయం భారీగా పెరిగిందన్న వాదన కూడా ఉంది.

## అంగన్వాడీ టీచర్ మాధవి కి అరుదైన గౌరవం

వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 25,తరంగాలు : వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ మాధవి కి తను చేస్తున్న సేవలకు విశిష్ట గౌరవం దక్కింది. నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ లో ప్రధానమంత్రి, లేక రాష్ట్రపతి చేతుల మీదగా ప్రత్యేక గుర్తింపు జ్ఞాపికను అందుకొనున్నారు. అందులో భాగంగా ఆదివారం అశోక్ భవన్ లో ఏర్పాటు చేసిన కేంద్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి ,సహాయక మంత్రి సావిత్రి ఠాగూర్ చేతుల మీదగా ప్రశంసాపత్రాన్ని మాధవి కి అందజేసి అభినందించారు.




### కాంగ్రెస్ పార్టీ మండల


## మహిళ ఉపాధ్యక్షురాలిగా కుల్ల పావని



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 25,తరంగాలు : వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మహిళ ఉపాధ్యక్షురాలిగా వెంకట్రావు పల్లె గ్రామ సర్పంచ్ కుల్ల పావనిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ణకంటి పార్వతమ్మ ప్రకటించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ణకంటి పార్వతమ్మ చేతుల మీదుగా కుల్ల పావనికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ,జిల్లా ఆర్గనైజర్ మమత,జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రి సునీత,నర్సంపేట మండల అధ్యక్షురాలు సాంబలక్ష్మీ,జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర మాలతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### పుట్టినరోజు వేడుకకు హాజరై

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



డోర్నకల్ అర్సీ, జనవరి 25 తరంగాలు

సిరోల్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రామకృష్ణ మనవడు పుట్టినరోజు వేడుకకు ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పిల్లల జీవితాల్లో కొన్ని రోజులు నివిగా నిలిచిపోతాయని, అటువంటి ప్రత్యేక సందర్భాలను ఈ విధంగా కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో జరుపుకోవడం భవిష్యత్తులో మధుర జ్ఞాపకాలుగా మిగులుతాయని అన్నారు. పుట్టినరోజు వేడుకలను అర్థవంతంగా నిర్వహించిన తల్లిదండ్రులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్, సర్పంచ్ ధీరావత్ వీరన్న, గ్రామ శాఖ అధ్యక్షులు జెర్రీ పోతుల మహేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జానీ మియా, యాకయ్య,నరేష్, శ్రీశైలం,అశోక్,వెంకటేష్, రమేష్, వెంకన్న,వీరన్న, రాజు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## థెరిసమ్మ దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 25,(తరంగాలు): మండలంలోని సాగరం గ్రామంలో మా ఇల్లు ఆశ్రమం వ్యవస్థాపకులు గాదె ఇన్నారెడ్డి తల్లి గాదె థెరిసమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గాదె ఇన్నారెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కత్తుల ఎల్లయ్య, తాటికాయల వెంకటయ్య ఇటీవల మరణించగా వారి చిత్రపటాలకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే జఫర్గడ్ మండలం రేగడి తండా గ్రామానికి కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్యా కిషన్ నాయక్ కుమార్తె భూక్యా కల్పన ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లయ్య, రాజేష్ నాయక్, శ్రీనివాస్, సర్పంచ్లు తాటికాయల మమత చేతన్య, వెంకటయ్య, శుభాష్, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోగి ప్రాణాలను కాపాడిన

# మలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందం

నల్గొండ అర్సీ,జనవరి 25, తరంగాలు:క్లిష్టమైన విపుల్ శస్త్రచికిత్స ద్వారా రోగి ప్రాణాలనుమలక్ పేట యశోదా ఆసుపత్రి వైద్య బృందం కాపాడారు. ముఖ్యంగా ప్యాంక్రియాస్ తల భాగంలో ఏర్పడే గడ్డ లేదా కణితి, కాలేయం నుంచి పిత్తరసం ప్రవహించే నాళాన్ని అడ్డుకోవడం వల్ల అబ్స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడుతుంది. ఈ పరిస్థితిని సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే తీవ్రమైన ఇన్ఫెక్షన్లు, అవయవ వైఫల్యం, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవించే అవకాశం ఉంటుంది. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తొందరగా నిర్ధారణ, ఆధునిక ఇమేజింగ్ పరీక్షలు మరియు సమయానికి జరిగే క్లిష్టతరమైన శస్త్రచికిత్సే ప్రాణాలను కాపాడగల మార్గం. ఇలాంటి అత్యంత క్లిష్టమైన మరియు అధిక ప్రమాద స్థితిలో, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్?పేట్ వైద్యులు ఒక మధ్య వయస్కుడైన రోగి ప్రాణాలను విపుల్ ప్యాంక్రియాటికోడ్యుడెనెక్టమీ అనే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా కాపాడారు. నల్గొండ జిల్లా షాపల్లెకు చెందిన శ్రీ కె. ఉపేందర్ 48 సంవత్సరాలు, ఒక వారం రోజులుగా కళ్లలో పసుపు రంగు కనిపించడంతో పోయిన సంవత్సరం సెప్టెంబర్ నెలలో యశోదా హాస్పిటల్?లో చేరారు. వైద్య పరీక్షలు మరియు ఆధునిక ఇమేజింగ్?లో, ప్యాంక్రియాస్ తల భాగంలో పెద్ద గడ్డ ఉండటం వల్ల పిత్తనాళం ఒత్తిడికి గురై పిత్తరసం ప్రవాహం ఆగిపోయినట్లు నిర్ధారణ అయింది. దీంతో అబ్ స్ట్రక్టివ్ జాండీస్ ఏర్పడింది. అదనంగా, రోగికి టైప్–2 డయాబెటిస్, హైపర్?టెన్షన్ మరియు శ్వాస సంబంధిత సమస్యలు కూడా ఉండటంతో కేసు మరింత క్లిష్టంగా మారింది. విపుల్ శస్త్రచికిత్సే రోగి ప్రాణాలను కాపాడగల ఏకైక మార్గం అని వైద్య బృందం నిర్ణయించింది. ఈ అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలో ప్యాంక్రియాస్ తల భాగంలోని గడ్డతో పాటు ప్రభావిత పిత్తనాళాన్ని తొలగించారు. అనంతరం పిత్తరసం మరియు ఆహార జీర్ణక్రియ సజావుగా కొనసాగేందుకు జాగ్రత్తగా పునర్నిర్మాణ శస్త్రచికిత్స చేశారు. ఈ ప్రక్రియలో కీలకమైన రక్తనాళాలు మరియు అవయవాలను రక్షించారు. అన్ని సవాళ్లను అధిగమిస్తూ రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. శ్వాస సహాయం తగ్గించగలిగారు, శరీర స్థితి స్థిరపడింది. సమన్వయంతో కూడిన వైద్య నిర్వహణ వల్ల రోగి కోలుకొని, అవసరమైన ఫాలో–అప్ సూచనలతో డిశ్చార్జ్ అయ్యారు. ఇది అత్యంత క్లిష్టమైన మరియు తీవ్రమైన ప్రమాదంతో కూడిన ప్యాంక్రియాస్ శస్త్రచికిత్స. విపుల్ విధానం అత్యంత సాంకేతిక నైపుణ్యం మరియు విభాగాల మధ్య సమన్వయం అవసరమైన శస్త్రచికిత్స. రోగికి అనేక వైద్య సమస్యలు ఉన్నప్పటికీ, శస్త్రచికిత్స




విజయవంతమై, ఐసీయూ సహాయంతో రోగి క్రమంగా కోలుకున్నారు. డా. వెంకటేశ్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్?పేట్రోగి ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. శ్వాస సహాయం పూర్తిగా తొలగించారు, పోషకాహారం దశలవారీగా ప్రారంభించారు, శరీర స్థితి స్థిరపడింది. రోగిని స్థిరమైన ఆరోగ్య పరిస్థితితో ఆసుపత్రినుండి డిశ్చార్జ్ చేశారు. ఈ కేసు ద్వారా ప్యాంక్రియాస్ మరియు జీర్ణవ్యవస్థకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను నిర్వహించడంలో యశోదా హాస్పిటల్స్? వైద్యబృందానికి ఉన్న అత్యున్నతమైన నైపుణ్యం స్పష్టమవుతోంది. సకాలంలో నిర్ధారణ, సమగ్ర వైద్య పరిశీలన మరియు విపుల్ వంటి క్లిష్ట శస్త్రచికిత్సల ద్వారా ఈ కేసులో రోగి ప్రాణాలను కాపాడగలిగామని మలక్ పేట యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. శస్త్రచికిత్స సదుపాయాలు, అనుభవజ్ఞులైన సర్జికల్ వైద్యులు, 24/7 ఐసీయూ మరియు క్రిటికల్ కేర్ సేవలు యశోదా హాస్పిటల్స్ అన్ని శాఖల్లో అందుబాటులో ఉన్నాయని, అత్యంత క్లిష్టమైన ప్యాంక్రియాస్ మరియు గ్యాస్ట్రోఇంటెస్టైనల్ శస్త్రచికిత్స అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించగల సామర్థ్యం యశోదా హాస్పిటల్స్?కు ఉందని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్?పేట అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు. మరిన్ని వివరాలకోసం – ఎ. వాసుకిరణ్ రెడ్డి -- 97057 71230 / 99499 98378 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# కేసముద్రంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో కి చేరికలు

### గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి.25, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం లో ఉద్యమకారుడు తరాల సంపత్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్,సమక్షంలో అమీనాపురం కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ అమీనాపురం మాజీ సర్పంచ్ కుక్కముడి సాయిలు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి కొనకటి మహేందర్ రెడ్డి,అమీనాపురం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కముడి యాకయ్య సమానపల్లి ప్రవీణ్ పట్ల సుధాకర్ కొల్లాపూడి వెంకన్న తుమనపల్లి వేణు ప్రవీణ్ లింగాల కుమార్ కుక్కముడి సురేష్ పట్ల మహేష్ కుక్కముడి బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్ల కనకమ్మా జన్ను సంతోష కుక్కముడి సరిత పందుల కరుణ శ్రీదేవి గన్నరపు సుజాత సౌందర్య తదితరులు బిఆర్ఎస్ లో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి మండల అధ్యక్షుడు నజీర్,ప్రధాన కార్యదర్శి కము టం శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సుజాత హరీష్ నాయక్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ సర్పంచ్ పురం రాజమణి రమేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి పాయిరాల శరత్ యాదవ్, సీనియర్ నాయకులు రావుల వెంకన్న, ఉదయ్, గడిపల్లి రవి, తరాల విజయ్,వేల్పుగొండ ఆనంద్, రావుల నరసయ్య, షేకిడి పిచ్చయ్య, కాసు సాయి,కొడారి సాగర్, బ్రహ్మచారి ,పులిపాక పవన్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ మాజీ





శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీల మోసం. అధికారం కోసం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని విమర్శించారు. కసీఆర్ పాలనే శ్రీరామరక్షబీఆర్?ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారని,తెలంగాణ ప్రగతి కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల ఆవేదనలిప్రజలకు సమాధానం చెప్పుకోలేక కాంగ్రెస్ కార్యకర్తలు ఆత్మరక్షణలో పడ్డారని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన మోసపూరిత హామీల వల్ల గ్రామంలో మరియు వార్డులో తిరగలేకపోతున్నాం. ప్రజలు మమ్మల్ని నిలదీస్తున్నారు. అభివృద్ధి అంటే కేసీఆర్ గారేనని నమ్మి తిరిగి గులాబీ జెండా నీడకు వచ్చినట్టు బీఆర్?ఎస్?లో చేరిన నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు బీఆర్?ఎస్?లో సముచిత స్థానం ఉంటుందని మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో:పార్టీ అధ్యక్షులు నజీర్ ,పార్టీ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ ,మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి ,టౌన్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ,మాజీ అధ్యక్షులు హరి నాయక్, మోడం రవీందర్ గౌడ్,ధనసరి మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి,సీనియర్ నాయకులు,పార్టీముఖ్యనాయకులు. కార్యకర్తలు. పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ టికెట్ కోసం అంగోత్ సరిత బాలనాయక్ వినతి పత్రం

### 15వ వార్డు ఎస్టీ మహిళ స్థానం నుంచి పోటీకి అవకాశం ఇవ్వాలని నేతలకు అభ్యర్థన

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 25, తరంగాలు:కేసముద్రం మున్సిపాలిటీలో 15వ వార్డు ఎస్టీ మహిళ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరుతూ ఆంగోత్ సరిత బాలనాయక్ ,పార్టీ అగ్రనాయకత్వానికి వినమ్రంగా విజ్ఞప్తి చేశారు. కేసముద్రంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశామని ఆమె తెలిపారు. గతంలో కేసముద్రం టౌన్ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తన అత్తామామలు ఆంగోత్ హాసిలిరాములు నాయక్ పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. ఆయన మరణానంతరం కుమారుడు ఆంగోత్ బాల చిన్న వయసు నుంచే పార్టీ కోసం కష్టపడుతూ వచ్చారని, ప్రస్తుతం ఆయన సతీమణిగా తాను ప్రజాసేవకు ముందుకొస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమ మురళీ నాయక్, శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, టౌన్ అధ్యక్షుడు రావుల మురళి తదితరలు జిల్లా నేతలు నాకు అవకాశం కల్పించాలని కోరుతున్నానుఅని అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గ్రామాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత,



పేదల సంక్షేమం కోసం తనకు ఉన్న పరిచయాలను వినియోగిస్తానని హామీ ఇచ్చారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రణాళికలు తోచంద్రమౌళి తోట, సంతోష్?నగర్ కాలనీ, వ్యవసాయ మార్కెట్ రోడ్డు, గిర్నితండ, కట్టు కాలువ, సున్నం బట్టి బజార్, బీఎంపీఎస్ రోడ్డు, జామలాపురం నుంచి యుపిఎస్ స్కూల్ వరకు ఉన్న నివాస ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని ఆమె తెలిపారు. ఈ ఎన్నిక నా పదవి కోసం కాదు...మన గ్రామాభివృద్ధి కోసం. నాకు ఒక్క అవకాశం ఇవ్వండి" అంటూ అంగోత్ సరిత బాలనాయక్ ప్రజలను, పార్టీ నేతలను కోరారు.

# మృతుడు అంజయ్య కుటుంబానికి 25 కేజీల బియ్యం సాయం చేసిన సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్.

కల్వకుర్తి. జనవరి 25 తరంగాలు ప్రతినిధి

తలకొండపల్లి మండలం. గట్టుఇప్పలపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికిఅండగాగట్టుఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ జినుకుంట్ల చంద్రశేఖర్ అంజయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఎలాంటి సహాయం చేయాలని తను చేయడానికి సిద్ధమని తమ వంతు సహాయంగా మృతుని కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని మరియు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని. భరోసా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలోగ్రామఉప సర్పంచ్. అనిత విజయ్. ఒకటవవార్డ్ మెంబర్ రాజశేఖర్.ముత్యాలు.గుండ్రాతి జంగయ్య .మండల యాదగిరి.కోల రమేష్. కళ్యాణ్ కార్ సాయిరాం. ఎట్టి రాజు. కృష్ణయ్య యాదవ్. బిక్షపతి.బాల్ జంగయ్య. తదితరులు పాల్గొనడం జరిగింది



## ఇండ్ల నిర్మాణం చేపడుతున్న నిరుపేదలకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి.జనవరి 25 తరంగాలు ప్రతినిధి.

తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామంలోని నిరుపేదలకు ఇండ్ల నిర్మాణం కోసం మాజీ జడ్పీటీసీ, మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో లబ్దిదారులకు సిమెంట్ బస్తాలను ఆదివారం గ్రామ సర్పంచ్ మాకం వీరేశలింగం అందజేశారు. గ్రామంలోని లక్నమోనీ యాదమ్మ భర్త అంజయ్య, లక్నమోనీ జయమ్మ భర్త శ్రీను, చిలకం శాంతమ్మ, భర్త జంగయ్య, కోడెల వెంకటమ్మ భర్త వెంకటయ్య లు ఇండ్ల నిర్మాణం చేపట్టారు.ఆర్థిక పరిస్థితుల కారణంగానిర్మాణం పనులు సకాలంలో పూర్తి కాక ఇబ్బందులు పడుతున్న విషయం గ్రామానికి చెందిన ఆమనగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డికితెలపడంజరిగింది.లబ్దిదారుల ఇబ్బందులను శ్రీనివాస్ రెడ్డి ఉప్పల వెంకటేష్ దృష్టికితీసుకెళ్లారు.వెంటనేస్పందించిన రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ చైర్మన్.ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పలవెంకటేష్ లబ్దిదారుల ఇండ్ల నిర్మాణం పూర్తి కోసం సిమెంట్ అందించారు.తమ ఇండ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించిన వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్నమోనీ మల్లేష్,ఉప సర్పంచ్ లావణ్యశ్రీనివాస్,వార్డు సభ్యులు దుగ్గాపురం శివుడు,గుద్దేటి విష్ణు, గ్రామస్తులు గుమ్మకొండ మల్లారెడ్డి,టీ,మల్లయ్య,బాలమల్లేష్ పాల్గొన్నారు.

# వైసీపీ నేతల మీద తప్పుడు కేసులు పెడితే ఊరుకునేది లేదు

### వైసీపీ అధికార ప్రతినిధి అరె.శ్యామల

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 25 తరంగాలు : వైసిపి కార్యకర్తలని తప్పుడు కేసులు పెట్టీ ఇరికించి ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదని వైసిపి అధికారం ప్రతినిధి ఆరే. శ్యామల స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం వైయస్సార్ కాలనీలో కార్యకర్తలను కలుసుకొని శ్యామల మాట్లాడుతూ...






మేమందరం కూడా జగనన్న బాటలో నేను నడుస్తున్నామని, వైసీపీ కార్యకర్తలను ఇబ్బందిపెడితే సహించబోమని తను హెచ్చరించారు. కార్యకర్తలకు వెన్నంటి మేమెప్పుడూ అండగా ఉంటామని స్పష్టం చేశారు. కార్యకర్తలు శ్యామలను ఆప్యాయంగా స్వాగతం పలికి,పలకరించారు. ఈ కార్యక్రమంలో. వైసిపి జిల్లా అధ్యక్షులు పగిళ్ల నరేష్, సట్టు సత్యనారాయణ,చేతన్, ఉదయ్ కిరణ్ , పవన్, వినయ్, అరుణ్ ,బబ్లు, నాని, నవీన్, రాజు, మున్నా ,మైపుజు, రాము, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# 6వ వార్డు అఖిల పక్ష ఐక్య వేదిక సమావేశం

### అంబేద్కర్ నగర్ కు చెందిన మహిళలకే పార్టీల టికెట్ ఇవ్వాలని డిమాండ్

తొర్రూరు జనవరి 25 తరంగాలు..తొర్రూరు మున్సిపాలిటీ 6వ వార్డు పరిధిలోని అంబేద్కర్ నగర్ లో ఆదివారం స్థానిక కమ్యూనిటీహాల్ వేదికగా అంబేద్కర్ కాలనీ కి సంబంధించిన అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ సంఘము నాయకులు, యువకులు కలిసి రాబోయే మున్సిపల్ ఎన్నికల గురించి సమీక్షా సమావేశం నిర్వహిచారు. స్థానికంగా 6వ వార్డు కు సంబంధించి ఉన్న ఓట్లలో 90% అంబేద్కర్ కాలనీ ప్రజలే ఉన్నందున అన్ని ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులుగా ఎస్సి సామాజిక వర్గానికి, స్థానిక వార్డుకు చెందిన వ్యక్తులకే పార్టీ టికెట్ ఇవ్వాలని ఐక్యతతో తీర్మానం చేసుకున్నారు. మన ఆత్మగౌరవం, మన ఆస్తిత్వం, మన ఉనికి నినాదమే ఎజెండాగా మున్సిపల్ పాలక వర్గంలో మన అంబేద్కర్ నగర్ చెందిన వ్యక్తి ఉండాలని అన్నారు. అంబేద్కర్ నగర్ వ్యక్తులకు కాకుండా ఇతర వ్యక్తులకు ఏ పార్టీ అయినా టికెట్ ఇస్తే ముక్తకంఠం టు ఎదుర్కుంటామని, మా బలం ఏంటో మాకు తెలుసు అది నిరూపిస్తాము అని అన్నారు. ఈ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు, అంబేద్కర్ సంఘము నాయకులు,కాలనీ పెద్దమనుషులు,



యువకులు అఖిల పక్ష నాయకులు మాజీ జడ్పిటిసి మంగళపెళ్ళి శ్రీనివాస్, మంగళపెళ్ళి మంగళపెళ్ళి ఆశయ్య, మాజీ వార్డు సభ్యులు మంగళపెళ్ళి స్వామి, రాయిశెట్టి వెంకన్న, మంగళపెళ్ళి యాకయ్య, మంగళపెళ్ళి హుస్సేన్, రాయిశెట్టి ఉపేందర్, మంగళపెళ్ళి పల్ల వెంకన్న, మంగళపెళ్ళి నాగరాజు, రాయిశెట్టి యాకేందర్, గార అనిల్, పల్ల నాగరాజు, బొక్కల సైదులు, మంగళపెళ్లి బాలాజీ, వేల్పుల రవి, డబ్బా శ్రీకాంత్, కుంటకొమ్ము నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# భజన మండలిని అవమానిస్తే సహించం

### ఊరుకొండపేట ఆంజనేయస్వామి దేవాలయంలో భజన కమిటీ ఆవేదన



కల్వకుర్తిజనవరి 26 తరంగాలు ప్రతినిధి.

ఉరుకొండ మండలంలోని ఊరుకొండపేట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలోఆంజనేయస్వామి భజన మండలి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భజన కార్యక్రమాల కోసం అవసరమైన తబలాలు, హార్మోనియం, తాళాలు, మైకులు తదితర సాంస్కృతిక సామగ్రిని దాతల సహకారంతో సమకూర్చినట్లు భజన మండలి కమిటీ అధ్యక్షులు జంగయ్య యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ భజన కార్యక్రమాలు నిరంతరం కొనసాగితేనే దేవాలయానికి భక్తుల ఆదరణ పెరిగి అన్ని విధాలఅభివృద్ధిజరుగుతుందన్నారు.అలాంటి భజన మండలి కమిటీని, సభ్యులను దేవాలయ పాలక మండలి మరియు సంబంధిత అధికారులు కించపరచడం తగదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.భజన మండలి సభ్యుల కృషిని గుర్తించకుండా అవమానకరంగావ్యవహరిస్తే ఇకపై సహించేది లేదని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈవిషయంపై ఎండోమెంట్ శాఖ అధికారులు కూడా జోక్యం చేసుకుని న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా భజన మండలి సభ్యుల సౌకర్యార్థం భజన మండలికి ప్రత్యేక విశ్రాంతి భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. భజన మండలిని లేదా కమిటీని అవమానపరిస్తే నిరాహార దీక్షకు కూడా వెనకాడబోమని జంగయ్య యాదవ్ హెచ్చరించారు.

# మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

### సీపీఐ సీపీఎం డిమాండ్



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి25, (తరంగాలు ):మండలంలోని ఉప్పుగళ్ళు గ్రామంలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం తో మృతి చెందినా పెంద్యాల భిక్షపతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి.రమేష్ సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులో రైతుగా మరి వ్యవసాయశీ చేసుకుంటున్న పెంద్యాల భిక్షపతి విద్యుత్ సిబ్బంది కారణంగా ప్రాణాలు కోల్పోయాడన్నారు ఆయన ప్రాణాలు పోవడానికి కారకులైనా విద్యుత్ సిబ్బంది అయినా లైన్మెన్ జె ఎల్ ఎం పై చర్యలు తీసుకొని మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం అదుకొని 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం స్థానిక ఏ ఈ కార్యాలయం ముందు రహదారి పై రాస్తారోకో నిర్వహించడం జరిగిందని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేసి ఇటువంటి మరణాలను రైతుల ప్రాణాలను కాపాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంద్యాల సమ్మయ్య, కటా సుధాకర్, నక్కా యాకయ్య, అబ్బారాబోయినా ముసలైయ్య, పెంద్యాల లింగ మూర్తి, రొయ్యల నరేష్,పెంద్యాల ధనరాజ్, శ్రీధర్,వంశీ, రాజు,సాంబరాజు, కనకయ్య, ఎల్లయ్య,ప్రశాంత్, రొయ్యల రాజు,తదితరులతో గ్రామస్తులు పాల్గొన్నారు.

### రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముండ్ల పొదలను

## జేసీబీ సహాయంతో తొలగించిన సర్పంచ్ సుభాష్

జఫర్గడ్ ప్రతినిధి, జనవరి15, (తరంగాలు): మండలం లోని షాపెల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు ఉండడం వల్ల ఆర్టీసీ బస్సుకు ప్రైవేటు వాహనాలకు ఇబ్బందికరంగా ఉండడం వల్ల రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను సర్పంచ్ తాళ్ల పెళ్లి సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మమతా రాజు,వార్డు సభ్యులు లలిత,ప్రభాకర్, తాళ్లపల్లి వెంకటయ్య ,గ్రామస్తులు మాచర్ల రమేష్ పాల్గొన్నారు.



# వాహనదారులకు తప్పని ఇక్కట్లు..

### రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్..



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 25, తరంగాలు :రోడ్డుపై ప్రయాణం చేయడం నరకంగా మారింది.రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని నారాయణపురం గ్రామం రైతులు ఆదివారం తిప్పర్లను ఆపి రాస్తారోకో నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కల్వల నుండి చిన్నముప్పారం వెళ్లే రహదారిపై ప్రతిరోజు అధిక సంఖ్యలో టిప్పర్లు నడవడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయని,ఈ నేపథ్యంలో గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించిన అధికారులు కంకర పోసి డస్ట్ పోసి వదిలేశారు.మరికొన్ని గుంతలను విస్మరించారని,రోజుడస్ట్ పై వాటర్ కొట్టకపోవడంతో వాహనదారులకు కేంద్రమైన ఇక్కట్లు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నారాయణపురం గ్రామ సర్పంచ్ ధరావత్ యమున- సుమన్ నాయక్ మాట్లాడుతూ వెంటనే రోడ్డుపై ౧ పూడ్చి మరమ్మతులు చేపట్టి డాంబర్ పోయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఊకంటి సారంగ రెడ్డి, చెన్నూరి అమరేందర్ రెడ్డి, మణికంటి సూర్యనారాయణ రెడ్డి, సొంటి రెడ్డి రంగారెడ్డి, మాలోత్ శ్రీను, పూలమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలకు అవార్డు ప్రధానం..

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 25, తరంగాలు : మండలంలోని కాట్రపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బొద్దుల అఖిల మై ఇండియా మై ఓట్ అనే అంశంపై వ్యాకృత్వ పోటీల్లో జిల్లా స్థాయిలో గెలుపొంది ఆదివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంది. ఈ మేరకు గ్రామస్తులు నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల తల్లిదండ్రుల నుండి ఎలాంటి ప్రోత్సాహం లేకున్నా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయుల సహకారంతో నేర్పిన విద్యానాన్ని పొందుకొని తమ స్వశక్తుల కష్టపడి చదువుకుంటూ తోటి విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉంటూ తన ప్రతిభను చాటడం చాలాఅభినందనీయమన్నారు . విద్యార్థిని అఖిల మరెన్నో ఉన్నత చదువు చదువుతూ ఉత్తమ విద్యార్థినిగా పేరు తెచ్చుకోవాలని గ్రామ ప్రజలు పాఠశాల ఉపాధ్యాయ బృందం కోరారు.




### అర్కోటం నారాయణ కుటుంబానికి 5000వేలఆర్థిక సాయం



కల్వకుర్తి. జనవరి 25 తరంగాలు ప్రతినిధికడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలోని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతు మరణించిన అర్కోటం నారాయణ కుటుంబాని పరమర్శించి అధైర్యపడవద్దని ఏలాంటి సాయం చేయడానికి తను ఉంటానని తమ వంతు సహాయంగా మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్.ఈ కార్యక్రమమంలో పి.ఎ.సి.ఎస్ చైర్మన్ ఉ మహబూబ్ నగర్ డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, గ్రామ సర్పంచ్ లక్మిదేవి నర్సింహా గౌడ్, కడ్తాల్ మాజీ సర్పంచ్ ఎల్.ఎన్. రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండి మంజుల చంద్రమౌళిగ్రామ ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్ గౌడ్, గంప శ్రీను, జోగువిరయ్యసత్యనారాయణ గౌడ్, కొట్య నాయక్,అరకోటం క్రిష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రజాస్వామ్యానికి పునాది

**వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం**

హనుమకొండ ప్రతినిధి, జనవరి 25,తరంగాలు : ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం నేపథ్యంలో భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఓటు హక్కు, ఎన్నికల విధానం, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, తదితర అంశాలపై మాట్లాడిన వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. అదేవిధంగా ఎన్నికలు, ఓటు ప్రాముఖ్యత తెలియజేస్తూ దేశంలోని వివిధ భాషల్లో పాడిన గీతాల వీడియోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముందుగా విద్యార్థులు యువత అధికారులు డీఈఓ కార్యాలయం నుండి జిల్లా కలెక్టరేట్ కు ర్యాలీగా వచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా వరంగల్ ఎన్ఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని అన్నారు. ఓటు హక్కు వినియోగం తోనే దేశ నిర్మాణం జరుగుతుందన్నారు భారత ఎన్నికల సంఘం దేశంలోని యువత కోసం ప్రత్యేకంగా ఓటు హక్కు నమోదు కార్యక్రమాన్ని చేపడుతుందన్నారు. ఎన్నికల్లో నైతిక బాధ్యతగా ఓటును వినియోగించుకునే విధంగా హక్కును కల్పిస్తుందన్నారు. దేశంలోని యువ ఓటర్లు.. ఓటర్లు మాత్రమే కాదని దేశ నిర్మాణంలో కీలక భాగస్వామ్యులు అని పేర్కొన్నారు. పౌరుల భాగస్వామ్యంతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికలలో ఓటు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే తరాల మనుగడ, దేశ అభివృద్ధిని నిర్ణయించేది ఓటు హక్కు అని పేర్కొన్నారు. ఓటు అనేది హక్కు మాత్రమే కాదని, అంతకుమించిన బాధ్యతగా భావించాలన్నారు. ముఖ్యంగా ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మనదేశంలో భిన్న భాషలు, కులాలు, మతాలు, సామాజిక పరిస్థితులు ఉన్నా సరే ప్రథమంగా మనము భారతీయులం అని, అందరికీ సమానంగా ఓటు హక్కు లభించిందన్నారు. ప్రపంచ దేశాల రాజ్యాంగాలను పరిశోధించి మన దేశ రాజ్యాంగాన్ని మహనీయులు రూపొందించారని కానీ ఆశించిన స్థాయిలో ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని అన్నారు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. ఎలక్షన్ల రోజు అనేది హాలిడే కాదు అని బాధ్యత గల పౌరులుగా ఎన్నికల రోజున ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.



ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికలలో తప్పనిసరిగా ఓటును వేయాలన్నారు. ఐదేళ్లకొకసారి వచ్చే ఎన్నికలలో ఎంతో విలువైన ఓటును డబ్బులు, ఇతర ప్రలోభాలకు లోనై దుర్వినియోగం చేసుకోవద్దని కోరారు. మన రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ ) జరుగుతుందని అన్నారు. జిల్లాలోనూ 2002 ఓటర్ల జాబితాలోని వివరాలను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తున్నామని పేర్కొన్నారు. ఎవరైనా మ్యాపింగ్ చేయనట్లయితే ఆన్లైన్ ద్వారా స్వయంగా చేసుకునే అవకాశం ఉందని, లేకుంటే బిఎల్ఓ లను సంప్రదించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. ఈ ప్రక్రియ జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో తక్కువ శాతంగా ఉందని, పరకాల నియోజకవర్గంలో 77 శాతంగా ఉందని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో బి ఎల్ వో లు, బి ఎల్ వో సూపర్వైజర్లు, ఏఈఆర్వోలు, ఈఆర్వోల సహకారంతోనే ఓటర్ల జాబితా మెరుగ్గా ఉన్నాయని అందుకు అభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువ ఓటర్లు, సీనియర్ ఓటర్లతో పాటు బిఎల్వో లు, బి ఎల్ వో సూపర్వైజర్లను, ఏ ఈ ఆర్ వో లు, ఈఆర్వోలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శాలువాలు, ప్రశంస పత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్ డాక్టర్ కన్నం నారాయణ, డిటిఓ శ్రీనివాస్ కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, రెడ్ క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇ.వి.శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.





## వర్ధన్నపేట మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా తీగల సునీత





వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 25,తరంగాలు : వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామానికి చెందిన తీగల సునీత ను వర్ధన్నపేట మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు సమక్షంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కరుణాటి పార్వతమ్మ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు తీగల సునీతకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ, మహిళా కాంగ్రెస్?ను బలోపేతం చేయడంలో ఆమె కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, కట్ర్యాల ఉప సర్పంచ్ నాంపల్లి రవీందర్, వార్డు సభ్యుడు రషీద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటే, పోశాల వెంకన్న గౌడ్, అక్బర్, సమ్మయ్య,నాంపెల్లి యాదగిరి,శ్రీపాద సతీష్, వలీ, వరంగల్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కర్ర మాలతి -- శ్రీనివాస్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ -- సాయికుమార్, పాక సుజాత, రజిత, దేవేంద్ర, యాకంత, కవిత తదితరులు పాల్గొన్నారు.



### రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా

## వరంగల్ జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు

**ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి ఘన గుర్తింపు**




వరంగల్ ప్రతినిధి,25 జనవరి, తరంగాలు: జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్?లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను ఆకర్షించే విధంగా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్న ఓటర్ అవగాహన కార్యక్రమాల అమలు ద్వారా ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచినందుకు గాను ఈ రాష్ట్ర స్థాయి అవార్డు వరంగల్ జిల్లాకు లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసలు వెల్లువెత్తాయి. కలెక్టర్ డా. సత్య శారదకు అధికారులు, సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలిపారు.




## అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



వరంగల్ ప్రతినిధి, జనవరి 25,తరంగాలు : హంటర్ రోడ్ లోని ఆకృతి అపార్ట్ మెంట్స్ లో ఏర్పాటు చేసిన అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిధిగా హాజరై 2026 నూతన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ అపార్ట్మెంట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్?లు సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. నివాస ప్రాంతాల్లో పరిశుభ్రత, భద్రత, పరస్పర సహకారం పెంపొందించడంలో అసోసియేషన్?ల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. అపార్ట్మెంట్లలో నివసిస్తే మంచి సౌకర్యాలు లభిస్తాయనే భావన ప్రజల్లో బలంగా నెలకొనాలని అన్నారు. అపార్ట్మెంట్ అంతా ఒక కుటుంబ సభ్యుల్లా కలిసి జీవిస్తూ సాంస్కృతిక సంప్రదాయాలను కొనసాగిస్తూ పండుగలు జరుపుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గతంలో పక్కన నివసించే వారెవరో కూడా తెలియని పరిస్థితి ఉండేదని, అయితే ఇప్పుడు అపార్ట్మెంట్ సంస్కృతి పూర్తిగా మారి అందరూ ఒక కుటుంబంలా కలిసి ప్రతి పండుగను వైభవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఫిజికల్ హెల్త్?తో పాటు మెంటల్ హెల్త్?పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆరోగ్యమే నిజమైన సంపదని చెప్పారు. అపార్ట్మెంట్ వాసులు ఒకరికొకరు సహాయం చేసుకుంటూ ఐక్యతతో ముందుకు సాగాలని సూచించారు. అపార్ట్మెంట్లకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారానికి తాను ముందుండి కృషి చేస్తానని, ముఖ్యంగా వాటర్ లైన్ వంటి మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఎంపీ డా.కడియం కావ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అపార్ట్ మెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేశవరెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, ట్రెజరర్ రాజ్ కుమార్, అపార్ట్మెంట్ సభ్యులు, ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగు వీరస్వామి గౌడ్ ను పరామర్శించిన కేజీకేఎస్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూర్యయ్య గౌడ్,



వర్ధన్నపేట మండల అధ్యక్షులు జనగాం యాకయ్య గౌడ్ వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 25,తరంగాలు: అనారోగ్యంతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కల్లుగీతా కార్మిక సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్ ను కేజీకేఎస్ వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూర్యయ్య గౌడ్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు జనగాం యాకయ్య గౌడ్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా డా. కొత్తూరి ప్రసన్న సందేశం

**ఆరోగ్యవంతమైన సమాజమే బలమైన గణతంత్రానికి పునాది: చీఫ్ ఫిజియోథెరపిస్ట్ డా. కొత్తూరి ప్రసన్న**





వరంగల్ ప్రతినిధి, జనవరి 25,తరంగాలు :గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చీఫ్ ఫిజియోథెరపిస్ట్ డా. కొత్తూరి ప్రసన్న దేశ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం మనకు స్వేచ్ఛతో పాటు బాధ్యతను కూడా ప్రసాదించిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఆరోగ్యవంతమైన సమాజమే బలమైన గణతంత్రానికి పునాది. ఒక ఫిజియోథెరపిస్ట్?గా ప్రతి రోగికి నాణ్యమైన, శాస్త్రీయ ఆధారాలపై ఆధారపడిన చికిత్సలు అందించడం నా ప్రధాన బాధ్యత" అని తెలిపారు.డా. కొత్తూరి ప్రసన్న ఆర్థోపెడిక్, న్యూరో మరియు ఆంకో రిహాబిలిటేషన్ రంగాల్లో, అలాగే గెయిట్ ట్రైనింగ్, బాలల పునరావాస చికిత్సలు, ఐసీయూ మరియు వార్డ్ ఫిజియోథెరపీ సేవలలో విశేష అనుభవాన్ని కలిగి ఉన్నారు. ఆధునిక చికిత్సా పద్ధతులను అనుసరిస్తూ రోగుల శారీరక సామర్థ్యాన్ని పునరుద్ధరించడంలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. చికిత్స మాత్రమే కాకుండా, రోగుల్లో ఆత్మవిశ్వాసం నింపడం, వారి జీవితాన్ని మళ్లీ సాధారణ స్థితికి తీసుకురావడం తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ, సమాజ ఆరోగ్య పరిరక్షణలో తన వంతు సేవలను అంకితభావంతో కొనసాగిస్తానని డా. ప్రసన్న తెలిపారు. ఆరోగ్య సేవల ద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడుతున్న డా. కొత్తూరి ప్రసన్న సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

# మహిళలదే ఈ శకం

మొదటి పేజీ తరువాయి

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, గత ఏడాది కాలంలో భారత్ సాధించిన అద్భుత విజయాలను ఆమె వివరించారు. దేశ ప్రగతిలో మహిళల పాత్రను, ఆర్థిక వృద్ధిని ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారుజనవరి 26, 1950న మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గుర్తుచేసుకుంటూ, భారతదేశం బానిసత్వం నుంచి విముక్తి పొంది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్రంగా ఆవిర్భవించిందని అన్నారు. రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావం అనే ఆదర్శాలే మన దేశ పునాదులని ఆమె తెలిపారవందేమాతరం గీత విశిష్టతను వివరిస్తూ.. బంకించంద్ర చటోపా ధ్యాయ స్వరపరిచిన ఈ గీతం దేశ సాహిత్య జాతీయ ప్రార్థనగా మారిందని రాష్ట్రపతి అన్నారు. తమిళ కవి సుబ్రమణ్య భారతి ఈ గీతాన్ని ఎలా ప్రాచుర్యంలోకి తెచ్చారో గుర్తుచేశారు. అలాగే పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజీ సుభాష్?చంద్రబోస్ దేశభక్తిని, ఆయన నినాదం జైహింద్ స్ఫూర్తిని యువత పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.దేశాభివృద్ధికి సాధికారత మహిళలు అత్యంత అవసరదేశాభివృద్ధికి సాధికారత కలిగిన మహిళలు అత్యంత అవసరమని రాష్ట్రపతి స్పష్టం చేశారు. 57 కోట్ల జన్ ధన్ ఖాతాలలో 56 శాతం మహిళలవేనని, 10 కోట్లకు పైగా మహిళా స్వయం సహాయక సంఘాలు దేశాభివృద్ధిలో భాగస్వాములవుతున్నాయని తెలిపారు. మహిళా క్రికెట్ జట్టు ఐసీసీ ప్రపంచ కప్ గెలవడాన్ని, చదరంగంలో సాధించిన విజయాలను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారుఈ రాజ్యాంగం దేశంలోని మహిళలను మరింత శక్తివంతం చేస్తుందని, పంచాయతీ రాజ్ సంస్థల్లో ఇప్పటికే 46శాతం మహిళా ప్రాతినిధ్యం ఉండటం గర్వకారణమని అన్నారు. ప్రపంచ దేశాల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారతదేశం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సేంద్రియ వ్యవసాయం, స్టార్టప్లు, ఆవిష్కరణలు దేశ భవిష్యత్తుకు కీలక స్తంభాలని ఆమె అభివర్ణించారుఅందరి సహకారం.. దేశ ప్రగతికి సోపానదేశ సరిహద్దులను కాపాడే సైనికులు, అంతర్గత భద్రతను పర్యవేక్షించే పోలీసులు, ఆహారాన్ని అందించే రైతులు, పౌరుల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమించే వైద్యులు, నర్సుల సేవలను రాష్ట్రపతి కొనియాడారు. విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచుతున్నారని ప్రశంసించారు. స్వావలంబన, ప్రగతిశీల భారతదేశం కోసం మనమం దరం ఐక్యతతో, సమిష్టి సంకల్పంతో పనిచేయాలి అని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పిలుపు ఇచ్చారుభిన్నత్వంలో ఏకత్వమే మన బలంమన సైనిక దళాల సన్నద్ధత పట్ల విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య ప్రయాణం, రాజ్యాంగ విలువలు, పౌరుల బాధ్యతలను గుర్తుచేస్తూ, సంపన్నమైన, స్వావలంబన కలిగిన భవిష్యత్ భారతాన్ని నిర్మించేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వం మన బలం అని, సమ్మిళిత వృద్ధి ద్వారానే దేశం ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. మన స్వాతంత్ర్య పోరాటం కేవలం రాజకీయ మార్పు మాత్రమే కాదని, అది దేశ విధిరాతను మార్చిన మహత్తర ఘట్టమని అభివర్ణించారుసోమవారం వేడుకలను స్వదేశంలోనూ, విదేశాల్లోనూ ఉన్న భారతీయులంతా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి భారత్ తన భవిష్యత్తును స్వయంగా లిఖించుకోవడం ప్రారంభించిందని రాష్ట్రపతి గుర్తుచేశారు. రాజ్యాంగం అమలులోకి రావడంతోనే భారత్ నిజమైన ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిందని పేర్కొన్నారుప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద గణతంత్ర రాజ్యానికి మన రాజ్యాంగమే పునాది అని, ఇందులో పొందుపరిచిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి అంశాలు మన దేశానికి ప్రాణవాయువులాంటివని చెప్పారు. రాజ్యాంగ నిర్మాతలు అందించిన ఈ విలువల వల్లే జాతీయతా భావం, దేశ సమగ్రత బలంగా వేళ్లూనుకున్నాయని ఆమె వివరించారు.

## బంజారా ఆత్మీయ సమ్మేళనంలో
# వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





హన్మకొండ ప్రతినిధి, జనవరి 25,తరంగాలు : హనుమకొండ బస్టాండ్ సమీపంలోని శ్రీహర్ష కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా బంజారా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై బంజారా గోత్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం రంగాల్లో బంజారా సమాజం మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. తరతరాలుగా బంజారా సమాజం తన ప్రత్యేకమైన భాష, వేషధారణ, నృత్యాలు, పండుగలు, ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగడం అభినందనీయమని తెలిపారు. బంజారా గోత్ర క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా యువతకు బంజారా సంస్కృతి, చరిత్రపై అవగాహన మరింత పెరుగుతుందని, ఇది గిరిజన వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించే మంచి ప్రయత్నమని ఎంపీ అన్నారు. సామాజిక ఐక్యత, పరస్పర గౌరవం, సాంస్కృతిక విలువలే దేశ బలమని పేర్కొంటూ, ఇలాంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు సమాజాన్ని ఏకం చేసే వేదికలుగా నిలుస్తాయని చెప్పారు. బంజారా సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ డా. కడియం కావ్య భరోసా ఇచ్చారు. హనుమకొండ లోని గిరిజన భవన అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోరిక వీరన్న నాయక్, సంగెం మాజీ జెడ్పిటిసి వీరమ్మ, రిటైర్డ్ డిఈఓ జవహర్ లాల్ నాయక్, డి ఎం హెచ్ ఓ రవిరాథోడ్, రిటైర్డ్ ఆర్ జె డి వెంకట్రాం, మరియు భోజ్ నాయక్, డాక్టర్ రమేష్ నాయక్, వెంకట్ నాయక్,సర్పంచ్ బానోతు అరుణ రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి

**జీవితంలో ఎంత ఎదిగినా తల్లిదండ్రుల ఆశీర్వాదం, విలువలే ప్రధానం**

**క్రమశిక్షణతో కూడిన స్వాగతం అందించిన ఎన్ సీసీ విద్యార్థులకు కృతజ్ఞతలు**

**సినిమా హీరోలు నిజమైన హీరోలు కాదని, తల్లిదండ్రులే ప్రతి విద్యార్థి జీవితంలోని నిజమైన హీరోలు**

**విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగుతూ పోటీ పరీక్షల్లో ధైర్యంగా పాల్గొనాలి**

**ఇంటర్మీడియట్ విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలి**






హన్మకొండ ప్రతినిధి,25 జనవరి, తరంగాలు: విద్యే సమాజాన్ని ముందుకు నడిపించే శక్తి అని వరదన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నెల్ క్రాస్ రోడ్డు, సత్యం గార్డెన్స్ నందు ఏకశిలా గ్రూప్ ఆఫ్ ఇన్?స్టిట్యూషన్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా స్పర్కులింగ్ సెలెబ్రేషన్స్ --2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరైయారు.తొలుత ఎన్ సీసీ విద్యార్థులు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారుఅనంతరం ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు షీల్డులు ప్రదానం చేసి, శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ తాను ప్రతి రోజు ఉదయం తన తల్లి ఫోటో చూసి రోజును ప్రారంభిస్తానని తెలిపారు. జీవితంలో ఏ స్థాయికి ఎదిగినా తల్లిదండ్రుల ఆశీర్వాదం, విలువలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఎన్ సీ సీ విద్యార్థులు అందించిన క్రమశిక్షణతో కూడిన స్వాగతానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తాను కూడా ఒకప్పుడు వెనుక బెంచి విద్యార్థినేనని, అయితే పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర శ్రమతోనే జీవితంలో ముందుకు వచ్చానని విద్యార్థులకు వివరించారు. సినిమా హీరోలు, హీరోయిన్లు నిజమైన హీరోలు కాదని, తల్లిదండ్రులే మీ జీవితంలోని నిజమైన హీరోలు అని స్పష్టంగా అన్నారు.విద్యార్థులు మత్తు బానిసలు కావద్దని, చెడు అలవాట్లు జీవితాన్ని నాశనం చేస్తాయని హెచ్చరించారు. "మత్తును వదిలి మైదానంలోకి రండి" అంటూ యువతను క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. మంచి దారిలో నడిచి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.తాను చిన్ననాటి నుంచి క్రీడలపై ఆసక్తితో ఇంటర్నేషనల్ హాకీ క్రీడాకారుడిగా ప్రాతినిధ్యం వహించానని, అనంతరం 1989 ఎస్?ఐ బ్యాచ్?లో చేరి, తొలి ఐపీఎస్ అధికారిగా పనిచేసి నేడు ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా సేవ చేసే అవకాశం లభించిందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగుతూ పోటీ పరీక్షల్లో ధైర్యంగా పాల్గొని ఉన్నత లక్ష్యాలు సాధించాలని ప్రోత్సహించారు.ఇంటర్మీడియట్ విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన తర్వాత ఆ రోజు స్కూల్?లో ఏమి నేర్చుకున్నారు అని అడిగి తెలుసుకోవాలని, అలా చేస్తే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు.అలాగే విద్యార్థులు సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత సమాచారం పోస్ట్ చేయవద్దని, ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు యువత డేటాను దుర్వినియోగం చేస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏకశిలా గ్రూప్ ఆఫ్ ఇన్?స్టిట్యూషన్స్ చైర్మన్ గౌరు తిరుపతి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, ఐనవోలు సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోలేపల్లి శివ శంకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.






# రైతులను గోసపెడుతున్న పెత్తందారులు..!

**భూములు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని రైతుల ఆరోపణ**



వర్ధన్నపేట ప్రతినిధి,జనవరి 25,తరంగాలు:వర్ధన్నపేట మండలం దివిటిపల్లి గ్రామంలో భూవివాదం కాక రేపుతోంది. తాత ముత్తాతల నుంచి తాము సాగు చేసుకుంటున్న భూమిని రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తులు తమ భూమిగా చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధితుల కథనం ప్రకారం .. దివిటిపల్లి గ్రామ శివారులోని 392 ,395 , 396 ,397 సర్వే నెంబర్లలో తాటికాయల బిక్షపతి, కందిక యాకయ్య, వెంకటస్వామి, నరసయ్య , కౌలు రైతు యాకమ్మతో పాటు మరికొందరు రైతులు ఉన్నారు. అట్టి భూమిని గ్రామానికి చెందిన కందిక రాజు , ఎల్లస్వామి అధికార పార్టీ రాజకీయ నాయకుల అండదండలతో తమ భూమిని రికార్డులోకి ఎక్కించుకొని వారి భూమిగా చెబుతూ తమను బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతులు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు, పోలీస్ స్టేషన్ కి వెళ్లి తమ గోడు వెళ్ళబోసుకున్నప్పటికీ తమకు న్యాయం చేయడం లేదని ఆరోపించారు. గ్రామంలో ఎవరిని అడిగిన ఆ భూమి ఎవరిది అనేది చెప్తారని.. అయినా కావాలని అధికార పార్టీకి చెందిన వ్యక్తులు తమని కేసులపాలు చేస్తామని బెదిరిస్తూ తమ భూమిని లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారుల చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే స్పందించి తమకు న్యాయం చేయాలని భాదిత రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారుల వివరణ అడగగా భూ రికార్డుల ప్రకారం.. ఎవరికి ఎంత భూమి ఉందో సర్వే చేసి హద్దులు నిర్ణయిస్తామని తెలిపారు.

## బాధిత కుటుంబాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం



రాయపర్తి, జనవరి 25,తరంగాలు :బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేశారు.రాయపర్తి మండలం కొలనుపెల్లి గ్రామానికి చెందినపనికర నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.అనంతరం అదే గ్రామానికి చెందిన తాటికల సమ్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారికీ ఇంటికి వెళ్లి పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగారెడ్డి, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు వంగల నరసయ్య, తోట నరసింగము, చిట్యాల వెంకన్న, తోట యోగనందం, పనికర విజయ్, మాచర్ల శ్రీను, సత్తూరి వెంకన్న, పల్లె శ్రీను, మిట్టపల్లి రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పై ప్రతిజ్ఞ చేపించిన సర్పంచి జక్కుల ఉప్పలయ్య

**భారత రాజ్యాంగం అభివృద్ధిలో భాగం కావాలి**



నర్సింహులపేట,జనవరి 25 తరంగాలు నర్సింహుల పేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో నూతన సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆదివారం నేషనల్ ఓటర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాగంగా గ్రామ ప్రజల ద్వారా జాతీయ ఓటర్ దినోత్సవం ప్రతిజ్ఞను చేపించి,అనంతరం గ్రామ ప్రజలచే యువర్ ఓట్ యువర్ రైట్,ఓట్ ఫర్ ఫ్యూచర్ నినాదాలు చేపించి ఓటు విలువ గురించి వివరించినట్టు సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలో కుల,మత,వర్గ, వర్ణ,ప్రాంతీయ వివక్షత లేకుండా అందరికీ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి మండల్ సోషల్ మీడియా ఇన్చార్జి చిర్ర సతీష్ ప్రభాకర్ చిర్రా ఉపేందర్ గౌడ్ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI : TELTEL / 2022 / 83463
సోమవారం 26, జనవరి 2026

# ఎంఎన్ఆర్ ఈజిఏ చట్టాన్ని వెంటనే పునరుద్ధరించాలి

**మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం సిగ్గుచేటు**
**ఎం.ఎన్.ఆర్ ఈజిఏ పథకాన్ని బలహీనపరిచే కుట్రలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం పేరు మార్పు**
**ఇది గ్రామీణ కూలీల ఉపాధి హక్కును హరించే చర్య**
**కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు**
**ఉపాధి హామీ కూలీలకు పూర్తి పని దినాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే**
**-ప్రజలకు ఉపాధి హక్కు, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులు తిరిగి ఇవ్వాలి-వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

పర్వతగిరి, జనవరి25,తరంగాలు:జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుకు వ్యతిరేకంగా ఏఐసీసీ అండ్ టీపీసీసీ పిలుపు మేరకు, వర్ధన్నపేట నియోజకవర్గ



ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అధ్యక్షతన పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలతో ఎం.ఎన్.ఆర్ ఈజిఏ గ్రామ సభ నిర్వహించబడింది. ఈ సభలో గ్రామ ప్రజలతో కలిసి చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ కోరుతూ తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం కుట్రపూర్వకంగా ఎం.ఎన్.ఆర్ ఈజిఏ పథకాన్ని బలహీనపరిచే ప్రయత్నంలో భాగంగా పేరు మార్పు చేపట్టిందని ఆరోపించారు. ఇది గ్రామీణ కూలీల ఉపాధి హక్కును హరించే చర్య అని విమర్శించారు. కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు.ఈ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం సిగ్గుచేటు చర్య అని తీవ్రంగా ఖండించారు. ఉపాధి హామీ కూలీలకు పూర్తిస్థాయి పని దినాలు కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, వెంటనే పథకం పేరు మార్పు నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజలకు ఉపాధి హక్కును, గ్రామ పంచాయతీలకు పాలనా హక్కులను తిరిగి కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అయూబ్ మాట్లాడుతూ...జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలోని పేదలు, గ్రామీణ కూలీల జీవనాధారంగా నిలిచిన చట్టమని అన్నారు. కోట్లాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న ఈ చట్టాన్ని బలహీనపరిచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పేరు మార్పు వంటి చర్యలకు పాల్పడటం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు.గాంధీజీ పేరుతో రూపొందిన ఈ చట్టం గ్రామీణ భారతానికి భరోసా కల్పించిందని, ఆ పేరును తొలగించే ప్రయత్నం ప్రజల హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 100 రోజులకు పైగా పని దినాలు కల్పించాల్సిన అవసరం ఉందని, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్



చేశారు.గ్రామ పంచాయతీలకు ఉన్న అధికారాలను కుదించే ప్రయత్నాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంటూ, ఉపాధిహామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించి, మరింత బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మట్టపల్లి వెంకటేశ్వర రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఎన్?ఎస్?యుఐ నాయకులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ఉపాధి హామీ కూలీలతో పాటు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు**
**పంపిణీ చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**







వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 25, తరంగాలు : అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్. నాగరాజు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. .ఈ సందర్భంగా ఐనవోలు మండల పరిధిలోని 57 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ. 57, లక్షల 06 వేల 612 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూపేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కీలక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు పేద, బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడబిడ్డల భవిష్యత్తుకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వము అందిస్తున్న సహాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ పిల్లల వివాహాలను గౌరవప్రదంగా నిర్వహించుకోవాలని సూచించారు. అర్హులైన ఒక్కరూ సంక్షేమ పథకాల నుంచి వంచితులుగా ఉండకూడదనే ఉద్దేశంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ, ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా తన వంతు పూర్తి బాధ్యతతో కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పోలేపల్లి శివశంకర్ రెడ్డి, సర్పంచ్ జెట్టబోయిన రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యాంకర్ సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు మధు గౌడ్, సత్తిరెడ్డి, మార్నేని లక్ష్మణరావు, పెండ్ల సంపత్, రాజిరెడ్డి, తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# మృతుని కుటుంబానికి అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్



రాయపర్తి, జనవరి 25,తరంగాలు : మృతుని కుటుంబానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు అందజేసి ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అండగా నిలిచారు. రాయపర్తి మండలం బురాన్ పెల్లి గ్రామంలో రక్త పురం కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం,1 ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జీనుగు అనిమిరెడ్డి, పూస మధు,లేతకుల రంగారెడ్డి,తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, స్థానిక నాయకులు తాళ్లపెల్లి కుమార్, గొల్లపెల్లి రమేష్, గుంటిపెల్లి కిషన్, ముంజల రవీందర్,జంగిలి నరేష్, భూక్యా శ్రీను, కడుధురి బాబిరెడ్డి, దొమ్మటి ఆంజియ్య, దొత్తరి మల్లేష్,గొనె శ్రీను, తాళ్లపెల్లి రాజు, జంగిలి బిక్షపతి, భూక్యా రాజేష్, బానోత్ దేవ, భూక్యా అశోక్, తదితరులు పాల్గొన్నారు.




printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com